# 2

# చెడు సలహాను అనుసరించిన రాజు

## యూదారాజైన రెహబాము

## (1 రాజులు 12:1-24; 14:21-31)

మనం చదువుతున్నటువంటి రాజులు సౌలు, దావీదు మరియు సొలొమోనులను అనుసరించి వచ్చిన వారు. దావీదు, సొలొమోను దివ్యమైన రోజుల తరువాత, రాజ్యము విరోధాన్ని అనుభవించి రెండు భాగాలుగా విడిపోయింది. ఉత్తర రాజ్యము మరియు దక్షిణ రాజ్యము రెండు సుమారు క్రీ.పూ. 722 వరకు అంటే ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలు జయింపబడి, అష్షూరు ద్వారా చెరలోనికి తీసుకొని పోబడినంత వరకు ఏక కాలములో కలిసి ఉన్నాయి. ఆ చెర నుండి ప్రజలు ఎప్పటికి తిరిగి రాలేదు. దక్షిణ రాజ్యమైన యూదా, క్రీ.పూ. 586 వరకు సుమారు 140 సంవత్సరాలు, బబులోను ద్వారా చెరకు తీసుకొని పోబడు వరకు ఒక్కటే కొనసాగింది. మనము దృష్టించబోయే రాజులు, ఐక్యరాజ్యము అంతమునుండి బబులోను చెర ప్రారంభం వరకు 344 సంవత్సరాలు పరిపాలించిన వారు.

ఈ రాజులలో మొదటి వారిని మనం చూడబోతుండగా, రోడ్డు ప్రక్కన కూర్చున్న ఇద్దరు బిక్షగాళ్ళ కథ నాకు గుర్తుకు వస్తుంది. ఒకడన్నాడు, “ఈ రోజు నేను ఎక్కడున్నానో అక్కడే ఉన్నాను ఎందుకంటే, నేను ఎవరి సలహా వినలేదు.” రెండవ వాడు ఇలా అన్నాడు, “ఈ రోజు నేను ఎక్కడున్నానో అక్కడే ఉన్నాను, ఎందుకంటే, నేను ప్రతివారి సలహా విన్నాను.” రాజైన రెహబాము, తప్పుడు ప్రజల మాటలు విని వారి చెడు సలహాను పాటించినందున తన పతనాన్ని కొని తెచ్చుకొన్నాడు.

### నేపథ్యము: రెహబాము కథ

తన తండ్రియైన సొలొమోను దివ్యమైన పరిపాలన, విశ్వాస భ్రష్టత్వము, నిరుత్సాహముతో అంతమైన అనంతరం అతని మరణంతో రెహబాము రాచరికపు వత్తాంతము ప్రారంభమవుతుంది. సొలొమోను అనేక మంది అన్య స్త్రీలను వివాహం చేసుకొనుట ద్వారా, వారి దేవతలకు గుళ్ళు కట్టించుట ద్వారా మరియు తాను స్వయముగా వారి దేవతలను ఆరాధించుట ద్వారా పాపం చేశాడు (1 రాజులు 11:1–8). సొలొమోను పరిపాలించిన రాజ్యంలో అధిక భాగం పోగొట్టుకొనుట ద్వారా శిక్షింపబడతాడని దేవుడు సొలొమోనుకు చెప్పాడు (1 రాజులు 11:9–11). అయినప్పటికి, దేవుడు వ్యక్తిగతంగా తననుండి రాజ్యమును తీసివేయలేదుగాని, తన వారసుని నుండి దానిని చించివేశాడు. అయితే దేవుడు సొలొమోను వంశం నుండి పూర్తిగా రాజ్యమును తీసివేయలేదు. “రాజ్యమంతయు తీసివేయను, నా దాసుడైన దావీదు నిమిత్తమును, నేను కోరుకొనిన యెరూషలేము నిమిత్తమును ఒక గోత్రము నీ కుమారునికిచ్చెదను” (1 రాజులు 11:13) అని దేవుడు చెప్పాడు.

తాను పరిపాలించిన రాజ్యములో తన తరువాత వచ్చువారు అధిక భాగాన్ని కోల్పోతారు అను చెడు వార్త మాత్రమే కాక, సొలొమోనుకు విరోధంగా శత్రువులను లేపుతానని దేవుడు చెప్పాడు. అతని క్షీణించి పోతున్న సంవత్సరాలలో, ఇశ్రాయేలులో శాంతి ఎదోమీయుడైన హాదదు ద్వారా అరామియుడు లేక సిరియనుడైన రెజెను ద్వారా విచ్ఛేదమై పోయింది (1 రాజులు 11:14-25).

ఉత్తర గోత్రాలలో ఒక దానినుండి వచ్చిన సామర్థ్యముగల సొలొమోను సేవకుడైన యరొబాము, అతనికి విరోధంగా తిరుగుబాటు చేశాడు (1 రాజులు 11:26). దేవుడు షిలోహియుడైన ప్రవక్తయై అహీయాను యరొబాము దగ్గరకు పంపినప్పుడు, వారిరువురు యెరూషలేము బయట రోడ్డు ప్రక్కన కలుసుకొన్నారు. ఈ ప్రవక్త తాను ధరించిన వస్త్రమును తీసుకొని పండ్రెండు ముక్కలుగా చించాడు. అప్పుడతడు యరొబాముతో "ఈ పది తునకలను నీవు తీసుకొనుము, ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చునదేమనగా ... సొలొమోను చేతిలో నుండి రాజ్యమును కొట్టి వేసి పది గోత్రములను నికిచ్చెదను. అయితే నా సేవకుడైన దావీదు నిమిత్తమును, నేను యెరూషలేము పట్టణమును కోరుకొనినందునను ఇశ్రాయేలీయుల గోత్రములలో నుండి వానికి ఒక గోత్రము ఉండనిత్తును" (1 రాజులు 11:31, 32; 11:27-39 చూడుము). ప్రవక్త యొక్క ప్రవచనాన్ని గూర్చి సొలొమోను తెలుసుకొనినప్పుడు, సొలొమోను యరొబామును చంప ప్రయత్నించెను, కాని యరొబాము ఐగుప్తునకు పారిపోయాడు (1 రాజులు 11:40).

## ప్రారంభం: రెహబాము యొక్క ఎటూ తోచని స్థితి

సొలొమోను మరణించినప్పుడు, అతని కుమారుడు రెహబాము రాజయ్యాడు[1] ఇతని పరిపాలనా కాలములో రాజ్యము విభాగింపబడినది. రెహబాము పరిపాలన గొప్ప నిరీక్షణలతో ప్రారంభించబడి యుంటుంది. రాజుగా అంగీకరించునట్లు ఉత్తర గోత్రికులను అడుగుటకు ఉత్తర రాజ్యంలో ఉన్న షెకెముకు అతడెళ్ళాడు (1 రాజులు 12:1). అయినప్పటికి, వారి భారాన్ని చులకన చేయమని వారు రెహబామును అడిగారు (1 రాజులు 12:2-4). వారి మీద అధిక భారము మోపుట వలన సొలొమోను యొక్క సంపద కనీసం ఒక భాగమైనా పెరిగి ఉంటుంది (ఇది మొదట ఇశ్రాయేలీయులు రాజు కావలెనని అడిగినప్పుడు సమూయేలు ప్రవచించినట్లు; 1 సమూయేలు 8:11-20). వారి మనవిని గూర్చి ఆలోచించుటకు రెహబాము మూడు రోజులు గడువు కోరాడు (1 రాజులు 12:5). ఆ సమయంలో, అతను సలహాకొరకు అడిగి, రెండు ఆధారలనుండి సలహాను పొందాడు.

మొదట తన తండ్రి సొలొమోనుకు సేవచేసిన పెద్దల సలహా అడిగాడు (1 రాజులు 12:6). వారతనికి, "ఈ దినముననే నీవు ఈ జనులకు దాసుడవై వారికి సేవచేసి మృదువైన మాటలతో వారికి ప్రత్యుత్తరమిచ్చిన యెడల వారు సదాకాలము నీకు దాసులగుదురనిరి" (1 రాజులు 12:7) అని ఉత్తర మిచ్చారు. వారి సలహా, వారు సరైనది అనుకొన్న దానిపై కాక, స్వప్రయోజన జ్ఞానంపై ఆధారపడినప్పటికి, అది తెలివిగల ఆలోచన. రెహబాము వారి మాట విని వారిని బహుగా ఆదరించినట్లయితే వారికతడు సేవకుడైనట్లయితే అప్పుడు వారు అతని జీవితమంతా అతనికి సేవచేసేవారు. ఏ నాయకడైనా ప్రజలు తననుసరించాలని కోరుకొంటే, వారిని ఇష్టపూర్తిగా ఆదరించాలి, వారి అవసరతల పట్ల అక్కర కలిగియుండాలి

మరియు వారికి సేవకుడై యుండాలి.

తరువాత, రెహబాము తనతో పెంచబడిన, ఆ స్థానములో యువకులైన తన స్నేహితుల సలహా అడిగాడు. వారతనికి ఈ ఆలోచన చెప్పారు:

> "నీ తండ్రి మా కాడిని బరువైనదిగా చేసెను గాని నీవు దానిని చులకనగా చేయవలెనని నీతో చెప్పుకొనిన యీ జనులకు ఈలాగు ఆజ్ఞ ఇమ్ము–నా తండ్రి నడుముకంటే నా చిటకెన వ్రేలు పెద్దదిగా ఉండును. నా తండ్రి మీ మీద బరువైన కాడిని పెట్టెను సరే, నేను ఆ కాడిని ఇంకా బరువుగా చేయుదును, నా తండ్రి చబుకులతో మిమ్మును శిక్షించెను సరే, నేను కొరడాలతో మిమ్మును శిక్షించుదును" (1 రాజులు 12:10బి, 11).

వారి ఆలోచన మంచిదా, చెడ్డదా? స్పష్టంగా, అది చెడ్డది ఎందుకంటే దాని ఫలితంగా రాజ్యము విభజింపబడినది. యువకుల ఆలోచన ఎందుకు చెడ్డది? (1) అది బలహీనుడుగా కనిపిస్తాననే భయంపై ఆధారపడి ఉంది. ప్రజల మనవి వారికి దయచేయుట వలన తన విధేయుల దృష్టిలో రెహబాము బలహీనుడుగా కనబడి వారిపై తన అధికారాన్ని ప్రదర్శించలేడనేది వారి వాదము. (2) అది స్వార్థపర ఆలోచన; అది ప్రజలకు కాక రెహబాముకు మాత్రమే మంచిగా ఉన్నట్లు కనిపించుటపై ఆధారపడి ఉంది. (3) అది హ్రస్వ దృష్టిగల ఆలోచన; అది ఆ సమయం కన్న ముందుకు చూడలేక పోయింది. ఆలోచన చెప్పిన వారు ఆ సమయంలో రెహబాముకు ఏది మంచిదో అంతవరకే చూచారు, భవిష్యత్తులో రాజ్యానికి సంభవించు ఫలితాలను చూడలేక పోయారు.

**విభజన: రెహబాము నిర్ణయము**

రెహబాము యువకుల సలహాను అంగీకరించాడు (1 రాజులు 12:12–15). ఫలితంగా, రాజ్యం విభజింపబడినది (1 రాజులు 12:16–20). వారి అభ్యర్థనకు రెహబాము ఇచ్చిన సమాధానం వారు విన్నప్పుడు, ఉత్తర గోత్రాల నాయకులు ఈ విధంగా చెప్పారు, "... దావీదులో మాకు భాగమేది? యెష్షయి కుమారునియందు మాకు స్వాస్థ్యము లేదు, ఇశ్రాయేలువారలారా, మీ మీ గుడారములకు పోవుడి" (1 రాజులు 12:16బి). దావీదు సంతతివారలారా, మీ వారిని మీరే చూచుకొనుడి అని చెప్పి ఇశ్రాయేలువారు తమ "గుడారములకు వెళ్లిపోయిరి" (1 రాజులు 12:16సి), రెహబాము పరిపాలిస్తున్న రాజ్యాన్ని విసర్జించి వారు వెళ్లిపోయారు.

రెహబాము వెట్టి పనుల మీద అధికారిని తమకు రావలసిన పన్ను వసూలు చేయుటకు పంపినప్పుడు, వారతనిని రాళ్ళతో కొట్టి చంపిరి. రెహబాము తనను తాను కాపాడుకొనుటకు పారిపోయాడు (1 రాజులు 12:18). రెహబాము ఉత్తర గోత్రాలను తన రాజ్యములోనికి మరల బలవంతంగా తీసుకొని వచ్చుటకు కోరినప్పుడు, దేవుడు ప్రవక్తయైన షెమయాను పంపుట ద్వారా అతనిని నివారించాడు (1 రాజులు 12:19–24).

1 రాజులు 12:15లో అత్యుత్సాహకరమైన ఒక కథ కనిపిస్తుంది. "జనులు చేసిన మనవిని రాజు ఈ ప్రకారము అంగీకరింపక పోయెను. షిలోనీయుడైన అహీయా ద్వారా నెబాతు కుమారుడైన యరొబాముతో తాను పలికించిన మాట నెరవేర్చవలెనని యెహోవా ఈలాగు జరిగించెను." ఏమి జరిగిందో అది అహీయా ప్రవచనం చొప్పున నెరవేరినట్లు

రచయిత సూచిస్తున్నాడు. కాబట్టి, మనమర్థం చేసుకోవలసినదేమంటే, రెహబాము తప్పు ఆలోచన ననుసరించుటకు, లేక తప్పు నిర్ణయం తీసుకొనుటకు దేవుడు కారణం కాదు, అయితే, రెహబాము తెలివితక్కువ నిర్ణయము మరియు రాజ్యపు విభజన తెచ్చిన పరిస్థితుల ద్వారా దేవుడు పనిజేస్తున్నాడు. భూమి మీద ఏమి జరిగినా దానిలో దేవుడును జోక్యంచేసుకొంటాడని పాతనిబంధన ఏక రీతిగా బోధిస్తుంది, పాత నిబంధన గ్రంథకర్తల విశ్వాసములో మనం భాగస్వాములమవుటకు మనం మంచిగా క్రియలు జరిగించాలి.

### విగ్రహారాధన మరియు అంతము: రెహబాము పాపము

రెహబాము కథ మిగిలిన భాగము త్వరగా చెప్పబడినది. 1 రాజులు 14:21–31 నుండి, అతని గురించి మరియు అతని పరిపాలనను గురించి వివిధ వాస్తవాలు మనం తెలుసుకొంటాము:

- అతని తల్లి అమ్మోనీయురాలు (వచనము 21);
- యూదులు చెడును, విగ్రహారాధనను అభ్యసించునట్లు అతడు వారిని అనుమతించాడు (వచనములు 22–24);
- అతని పరిపాలన కాలములో ఐగుప్తు రాజైన షీషకు యెరూషలేమునకు వ్యతిరేకంగా వచ్చి, దేవుని గృహ సంబంధమైన నిధులను దోచుకొన్నాడు (వచనములు 25, 26). ఇది దక్షిణ రాజ్యమైన యూదా చేసిన దోషమునకు దేవుని శిక్ష (2 దినవృత్తాంతములు 12:2);
- పతనమైన రాజ్యానికి గుర్తుగా, సొలొమోను చేయించిన బంగారు డాళ్ళుకు ప్రతిగా ఇత్తడి డాళ్ళను అతను తిరిగి నింపాడు (వచనములు 26, 27);
- ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలుతో అతను యుద్ధము చేశాడు (వచనము 30) మరియు
- డెబ్బది సంవత్సరములు యూదులను పరిపాలించిన తరువాత అతను మరణించాడు. (వచనములు 21, 31)

### మన కొరకు పాఠాలు

మన సొంత కథతో రెహబాము కథ ఏ విధంగా సంబంధం కలిగి ఉంటుంది? అతని రాచరికం నుండి మనమేమి నేర్చుకోగలము? రెహబాము అనుసరించిన చెడు సలహా అను వాస్తవముపై మనము దృష్టి పెడదాము.

ఇతరులనుండి సలహా పొందినది రెహబాము ఒక్కడే కాదు. మనం పిల్లలను ఎలా క్రమ శిక్షణలో ఉంచాలో లేక మనకు పట్టిన జలుబును ఎలా నియంత్రించుకోవాలో అనే వాటిని గురించి అనేకమైన సలహాలు పొందుతాము. ఇచ్చుటకు ప్రతివారికి ఒక సలహా ఉంటుంది.

*సలహా వినుటకు మనం ఇష్టపడాలి.* ఇతరులనుండి మనం అక్కరలేని సలహాలు అనేకం పొందుతాము వాటివలన మనకు పిచ్చెక్కి ఉచిత సలహాలు పైసా ఖర్చు కాదు

కాబట్టి అనంత విలువైనవి కావలనుకొంటాము. అయినప్పటికి, రెహబాము కథనుండి ఎవరి సలహా వినకూడదనే ముగింపునకు మనం రాకూడదు. అనుభవము ద్వారా సంపాదించిన జ్ఞానాన్ని ఎవరైనా పంచుకొంటున్నప్పుడు, వారి మాటలు వినకుండ తిరస్కరించేవాడు కేవలం మూర్ఖుడు. మార్గదర్శకత్వమును వెదుకుటను గూర్చిన అవసరతను గూర్చి సామెతలు నొక్కి చెబుతుంది.

> వివేకముగలవాడు ఆలకించి నీతి సూత్రములను సంపాదించుకొనును (1:5బి).
>
> నాయకులు లేని జనులు చెడిపోవుదురు ఆలోచనకర్తలు అనేకులుండుట రక్షణకరము (11:14).
>
> మూఢుని మార్గము వాని దృష్టికి సరియైనది జ్ఞానముగలవాడు ఆలోచన నంగీకరించును (12:15; చూడుము 13:10).
>
> నీవు ముందుకు జ్ఞానివగుటకై ఆలోచన విని ఉపదేశము అంగీకరించుము (19:20).

*సలహాను మనం జాగ్రత్తగా ఆలోచించాలి.* ప్రతి సహకారాన్ని తిరస్కరించుటకంటే, ఏది మంచి ఆలోచనో, ఏది చెడు ఆలోచనో మనం విచారించి తెలుసుకోవాలి. మార్గదర్శక మాటల విలువను నిర్ణయించుటకు రెండు ప్రశ్నలు మనకు సహాయం చేయవచ్చును.

(1) ఎవరినుండి సలహా వచ్చింది? అతను ఏమి మాట్లాడుతున్నాడో అతనికి తెలుసా? అతని సిఫారసులు పక్షపాతం లేకుండ ఉంటాయనే వ్యక్తిగత శ్రద్ధ అతనికుందా? రెహబాము కథలో మంచి సలహా వృద్ధుల నుండి వచ్చింది. అతి తరచుగా యువకులు, తమకంటే జ్ఞానవంతులు, అనుభవజ్ఞులు అయిన వారినుండి సలహాను వెదుకక, తమ సమకాలీనుల సలహాను కోరుతారు.

(2) సలహా మంచిదేనా? సలహా ఇచ్చిన వ్యక్తి వృద్ధుడా, లేక యువకుడా, విషయానికి సంబంధించిన వాస్తవములో ఈ సలహా ఇముడుతుందా? మంచి తీర్పును వాడుట ద్వారా, మనకివ్వబడిన సలహా మనం అంగీకరించినట్లయితే, ఏమి జరుగుతుందో మనం ముందుగా తెలుసుకోగలం.

*బైబిలు ఏమి బోధిస్తుందో మనం ఆలోచించాలి.* క్రైస్తవులకు ప్రధాన ప్రశ్నేమంటే, "నాకివ్వబడిన సలహా దేవుని వాక్యపు బోధతో అనుగుణంగా ఉందా?" అనేది. తెలివైన సలహా దేవునికి విధేయత చూపుట మరియు ఇతరులకు సేవ చేయుట యొక్క ఫలితము.

*మనము రెహబాముకు యువకులు ఇచ్చిన సలహాలాంటి సలహాను తిరస్కరించాలి.* ఇతరులకు సహాయపడుట ఒక బలహీనత అనే ఆలోచనతో, ఇతరులకు సహకరించుట తిరస్కరించకూడదు. కనిపించాలనే తాపత్రయం మనకక్కర లేదు. బలహీనంగా మన ప్రేమ కనిపిస్తుంది. ఎందుకంటే, యేసు తాను ఖండింపబడినప్పుడు పన్నెండు సేనా వ్యూహములను పిలువకుండ ఆగిపోయాడు (మత్తయి 26:53), ఆయన బలహీనుడుగా కనిపించాడు, ఆ నిర్ణయం బలానికి సంక్షేపము! యేసు బలము, ఆయన అంతర్గత శక్తి, తాను నిందలు, తన గురిని సాధించుటకు సిలువ గాయాలను భరించుటకు అనుమతించింది. ఆయన గురి మన ఆత్మల రక్షణ! లోకానికి బలహీనతగా కనిపించేది, యేసులో లాగ, బలాదీనతకు కారణంలా కనిపిస్తుంది.

నేడు అనేకులు స్వలాభాపేక్షతో ఇతరులను భీతి పెట్టుటకు సిఫారసు చేస్తారు. అలాంటి సలహాలు క్రైస్తవ వైఖరులకు విరుద్ధము! పౌలు, "ఒకరి భారముల నొకరు భరించుచు" (గలతీయులకు 6:2ఎ) అని వ్రాశాడు. యేసు, "నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించుము" (మత్తయి 22:39బి; కూడ చూడుము 7:12) అని చెప్పాడు.

సలహా ఇచ్చుట, పుచ్చుకొనుటలో ఉన్న సాధారణ తప్పు భవిష్యత్తును గురించి ఆలోచించకుండ తాత్కాలిక లాభం కొరకు చూచుట. మనం పాపము చేయుటకు శోధింపబడినప్పుడు, సాతానుడు, "అది చేయుమని చెబుతాడు. ఇప్పుడే చేయమంటాడు. ఈ రోజే నీవు ఆనందించు, రేపటిని గూర్చి చింతించవద్దు, ఫలితాలగురించి నీవేమి ఆలోచించవద్దు అంటాడు" అవిధేయతతో మనము శోధింపబడిన ప్రతిసారి, దుర్నీతితో మనం శోధింపబడిన ప్రతిసారి, మనం గుంపుతో కలిసి పాపంలో ప్రవేశించుటకు శోధింపబడు ప్రతిసారి, మరియు మనము సంఘ కూడికను ఎగగొట్టుటకు శోధింపబడు ప్రతి సారి ఇదే జరుగుతుంది. శోధన సంభవించినప్పుడెల్ల, ఈ క్షణంలో ఉన్న ఆనందాన్ని గూర్చి ఆలోచించు, పాపం వలన ఎప్పుడో వచ్చె ఫలితాలను మరచిపో అని చెప్పుటకు సాతానుడు ప్రయత్నిస్తాడు. శోధన సమయాలలో మనం రెండు విషయాలు గుర్తుంచుకోవాలి.

మొదట, పాపం వలన వచ్చే ఆనందం కొంత కాలం వరకే. హెబ్రీ గ్రంథకర్త, "అల్పకాల పాపభోగము అనుభవించుట కంటే దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుట మేలని యోచించి ..." అని మోషేను గురించి వ్రాశాడు (హెబ్రీయులకు 11:25). శోధనకు లొంగుట, తాత్కాలిక పాప భోగాలను అనుభవించుటకు, దీర్ఘకాల ఫలితాలైన నిరుత్సాహము, నాశనము, మరియు మరణము తెచ్చుటలో ఫలితాన్నిస్తుంది.

రెండవది, మనుష్యుడు ఏమి విత్తునో చివరకు దానినే కోస్తాడు (గలతీయులకు 6:7-10). సాధ్యమయ్యే తాత్కాలిక సాహసం కొరకు మనం పాపం చేయుటకు శోధింపబడినప్పుడు, మనం విత్తుట కోయుట అను కఠినమైన చట్టం విశ్వంలో ఉందని గుర్తెరగాలి. శరీరములో మిళితమైన వానికి తాత్కాలిక వినోదం కలుగవచ్చును, కాని - క్రీస్తు మధ్యవర్తిత్వము చేయక పోయినట్లయితే - చివరికతను ఏమి విత్తాడో దానినే కోస్తాడు. రెహబాము విషయంలో లాగా, ఈ రోజు బాగున్నట్టున్న నిర్ణయం భయంకరమైన ఫలితాలు తేవచ్చును.

ఎవరి సలహా నీవు అంగీకరిస్తావు? తాత్కాలిక లాభం వస్తుందనే ఆలోచనతో, గ్రుడ్డితనాన్ని కలిగించి పరలోక బహుమానాన్ని పోగొటుకొనుటకు కారణమగు లోకము నైనను, లోకస్తుల సలహాల నైనను వినవద్దు. రెహబాము చెడు సలహా ననుసరించుట వలన కలిగిన నాశనకరమైన ఫలితాలను గుర్తుంచుకొనుము!

నీవు చెడు ఆలోచనను అనుసరించుట లేదని కచ్చితంగా తెలుసుకొనుటకు సలహాను అనుసరించుము - అనగా దేవుడు తన గ్రంథమైన బైబిలులో ఇచ్చిన ఆజ్ఞలను అనుసరించుము. ఒక వేళ రెహబాము యొక్క ప్రధాన తప్పిదము దేవుని ఆలోచన వెదుకుటలో తప్పిపోవుటే! దేవుని ప్రజలపై రాజులైనవారు, ప్రాముఖ్యమైన నిర్ణయములు తీసుకొనకముందు, దేవుని మార్గాన్ని తెలుసుకొనుటకు సాంప్రదాయంగా ప్రవక్తలను కలిసేవారు. రెహబాము అలా చేయుటలో తప్పిపోయాడు. మనమలా ఎప్పటికి చేయకూడదు! దేవుని నడిపింపును మనం వెదకుదాము! మనం ఎల్లప్పుడు దైవిక సలహాపై ఆనుకొందాము.

రెండవ దినవృత్తాంతముల గ్రంథకర్త రాజుల లోపాలను ఈ మాటలతో సంక్షేపించాడు,

“అతడు (రెహబాము) తన మనసు యెహోవాను వెదుకుటయందు నిలుపు కొనక చెడుక్రియలు చేసెను” (12:14).

---

సూచన

[1]దక్షిణ రాజ్యపు మొదటి రాజైన రెహబాము సుమారు క్రీ.పూ. 930–913 మధ్య పరిపాలించాడు.